నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

నలుగురు ఐదు సెట్ల నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక స్థానానికి మూడవ రోజైన శనివారం 4 గురు అభ్యర్థులు (5) సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నేషనల్ నవ క్రాంతి పార్టీ అభ్యర్థిగా 1 సెట్, స్వతంత్ర అభ్యర్థిగా మరో సెట్ నామినేషన్ ను కర్నే రవి దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా భైరవభట్ల శ్రీనివాసరావు 1 సెట్, బక్క జడ్సన్ 1 సెట్, దైద సోమ సుందర్ 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ములుగు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సిహెచ్. మహేందర్ జీకి సమర్పించారు.

సోషల్ మీడియా ప్రకటన లపై ప్రత్యేక నిఘా : ఎస్పీ



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా సోషల్ మీడియాలో పెట్టే వివిధ పోస్ట్ ల పైన నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తున్నమని జిల్లా ఎస్పి చందనా దీప్తి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రం, యూ ట్యూబ్,మొదలగు వాటిని వేదికగా చేసుకుని సంబంధిత రాజకీయ పార్టీలపై,వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు,విద్వేష పూరితమైన పోస్ట్ లు,ద్వేష పూరిత ప్రసంగాలు,మత, కులాల పరంగా రెచ్చ గొట్టే పోస్ట్ లు,అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులను పెడితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రకారం సెక్షన్స్ 188, 505(2) ఆఫ్ ఐపీసీ ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 సంబంధిత సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయన్నారు.

భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ...

శ్వేతపత్రం విడుదల చేయాలి

- ప్రజానాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి
- నాకు ఒక్క అవకాశమివ్వండి : ఎంపీ అభ్యర్థి జహంగీర్



నవతెలంగాణ- శాలిగౌరారం

గత 15 సంవత్సరాల పరిపాలనలో భువనగిరి ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల్ని మోసం చేశారని. భువనగిరి నియోజవర్గ ప్రజలకు ఏమీ అభివృద్ధి చేశారో దమ్ముంటే చేసిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మలవీరారెడ్డి డిమాండ్ చేశారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుని కాంక్షిస్తూ శనివారం మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రచారం నిర్వహించారు.అనంతరం మండలంలో వంగమర్తి ,చిత్తలూరు, అంబారిపేట, గురుజాల, ఎంజి కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్యన చిచ్చు పెడుతూ మత రాజకీయాలు చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తి కాలం నడవకుండా మధ్యలోనే నాయకులను డబ్బులతో కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ప్రభుత్వాలను కూలగొడుతుందదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ లు మత రాజకీయాలు చేస్తూ దేశ ప్రజానీకాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందన్నారు.

ఒక్క అవకాశమివ్వండి :ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్

ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల సమస్యలే ఎజెండాగా నిరంతరం ప్రజా సమస్యలపై గత 36 సంవత్సరాలుగా పోరాడుతున్న తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. భువనగిరి నియోజకవర్గం లో సాగునీటి సమస్య, విద్య, వైద్యం సామాన్యులకు అందడం లేదన్నారు. మూసీ పరివాహక ప్రాంతాలు కాలుష్యంతో సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజల సమస్యలను ఏ నాయకుడు ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. నేటి ప్రభుత్వం మూసీ ప్రక్షాళన, శుద్ధికరణ చేయకుండా సుందరీ కరణ చేస్తామనడం వారి పాలనకు నిదర్శమన్నారు. ప్రజలందరూ నన్ను దీవించి భువనగిరి ఎంపీగా నన్ను గెలిపిస్తే శాలిగౌరారం ప్రాజెక్టుని రిజర్వాయర్ గా మారుస్తానని, మండల కేంద్రంలో విద్య వైద్య రంగంలో సమూలమైన మార్పులు తీసుకొస్తానని , మండలానికి గోదావరి జలాలను తీసుకొస్తానాని హామీనిచ్చారు. శాలిగౌరారం ప్రజలు నన్ను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల, రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల ఎలక్షన్ కమిటీ ఇంచార్జ్ లల్లెల బాలకృష్ణ, మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మండల నాయకులు మక్కా బుచ్చి రాములు, కల్లూరి లింగయ్య,తెలుకుంట్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నన్నూరు అంజిరెడ్డి గుండెపోటుతో మృతి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నన్నూరు అంజిరెడ్డి 85 గుండెపోటుతో నల్లగొండ జిల్లా కేంద్ర వైద్యశాలలో శనివారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో అనేక రైతు వ్యవసాయ కార్మిక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. పార్టీలో నల్గొండ డివిజన్ సెక్రటేరియట్ సభ్యులుగా, తిప్పర్తి మండల బాధ్యులుగా పనిచేశారు. తిప్పర్తి మండలంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ భూములను పేదలకు పెంచడంలో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయనకు ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. వారి కుమారుడు వెంకట రమణారెడ్డి సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.

అంజిరెడ్డి మృతిపట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు.

అంజిరెడ్డి మృతిపట్ల అమెరికా నుండి నల్లగొండ మాజీ శాసన సభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు నంద్యాల నర్సింహారెడ్డి సంతాపం తెలిపారు. అంజిరెడ్డితో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నల్లగొండ నియోజవర్గం తిప్పర్తి మండలంలో పార్టీ విస్తరణకు కృషి చేశారన్నారు. అనేక సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. వారి మృతి పార్టీకి తీరనిలోటన్నారు. కుటుంబసభ్యులకు ప్రగడా సానుభూతిని తెలిపారు.

ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించాలి

- మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బాగా పనిచేసి పార్లమెంటు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించండని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నియమించిన ఎన్నికల సూక్ష్మ పరీక్షలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల విధులు చాలా కీలకమని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఏమైనా సందేహాలు, అనుమానాలు వచ్చినట్లయితే తన నెంబర్ 7337046757కి కాల్ చేయాలని తెలిపారు. ప్రతి సూక్ష్మ పరిశీలకులు బాగా పనిచేసి పార్లమెంటు ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పార్లమెంట్ ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, మాస్టర్ ట్రైనర్ డి.బాలు పాల్గొన్నారు.

రెండో విడత రాండమైజేషన్ పూర్తి

జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ సమక్షంలో రెండవ విడత ఈవీఎంల రాండమైజేషన్ నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలలో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల సమక్షంలో నిర్వహించిన ఈ రాండమైజేషన్ సందర్భంగా నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన పోటీ లో ఉన్న అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ల రాండమైజేషన్ ప్రక్రియలో ఎటువంటి సందేహాలు లేవని పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లతోపాటు, బిఆర్ఎస్ అభ్యర్థి ఏజెంట్ పంకజ్ యాదవ్, బి ఎస్ పి ఏజెంట్ శ్రీను, డి.ఎస్.పి ఏజెంట్ లింగయ్య, స్వతంత్ర అభ్యర్థులు చొల్లేటి ప్రభాకరాచారి, పాలకూరి రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరువు భత్యం చెల్లించాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వం బకాయి పడిన నాలుగు కరువు భత్యం17.65 శాతం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు తాడిశెట్టి నర్సింహ, అంకం చంద్రమౌళి కోరారు. శనివారం స్థానిక దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సామాజిక సేవాసదనంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణరెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, పడమటి శాంతకుమారి కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు

నవతెలంగాణ-హాలియా

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఈనెల 13వ తారీఖున జరగబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా వృద్ధులకు ఓటింగ్ నిర్వహించారు.అందులో భాగంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పాతనబోయిన ముత్తమ్మ (85)ఇంటికి ఎన్నికల అధికారి వచ్చి తమ ఓటుహక్కును వేయమని కోరగా ఓటు హక్కుని వినియోగించుకున్నది.ఈ వయస్సులో పోలింగ్‌కేంద్రానికి వెళ్లి ఓటు వేయడం ఇబ్బందికరంగా ఉంటుందని, అధికారులే ఇంటివద్దకు వచ్చి ఓటు వేయాలని కోరడంచాలా సంతోషంగా ఉందన్నారు..

నా బలం..బలగం మునుగోడు నియోజకవర్గ ప్రజలే

- భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ -మునుగోడు

నా బలం.. బలగం మునుగోడు నియోజకవర్గ ప్రజలు అని , పదవుల కోసం పోరాడే వ్యక్తి కాదు ప్రజా సమస్యల మీద పోరాడే శక్తినని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల ఇన్‌చార్జి, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 119 నియోజవర్గాలలో కంటే మునుగోడు నియోజకవర్గానికి రాజకీయ చైతన్యం ఎక్కువ అని మునుగోడు ఉప ఎన్నికతో రాష్ట్ర రాజకీయాలలో ఒక చరిత్ర లో నిలిచిపోయే విధంగా జరిగిన పోరులో మునుగోడు కు పోరాటాల గడ్డ అని పేరు వచ్చిందని అన్నారు . పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజార్టీ మునుగోడు నియోజకవర్గం నుండి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త , బూత్ కమిటీ సభ్యులు , భూత్ ఇన్చార్జులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు . ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత , డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర నాయకులు నార బోయిన రవి ముదిరాజ్ , మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి సంధ్య రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి కొలను రాజేందర్ రెడ్డి , మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు , ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , సీనియర్ నాయకులు పోలగోని సత్యం , నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి , బూడిద లింగయ్య యాదవ్ , అనంత స్వామి గౌడ్ , మేడి యాదయ్య , జాల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చండూరు : మునుగోడు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటికి,ప్రతి గ్రామానికివెళ్లి ప్రచారం చేయాలని భువనగిరి ఎన్నికల ఇన్‌చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పరిధిలో ఓ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో చండూరు మండలం, మున్సిపాలిటీ గట్టుప్పల్ మండలాల బూత్ లెవెల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు ఓటు వేస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అభివృద్ధి చేసిందేమిలేదని గుర్తు చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని ఏకైక లక్ష్యంతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తోనే రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమనానరు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేత, మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, దోటి వెంకటేష్ యాదవ్, గట్టుప్పల్ మండల అధ్యక్షులు నామని జగనాదం, ఎంపీటీసీ పల్లె వెంకన్న, కోడి శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, కోడి గిరిబాబు,గండూరి జనార్ధన్,నల్లగంటి మల్లేష్, మండల ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

మండలాన్ని సందర్శించిన డీఏఓ



నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను శనివారం జిల్లా వ్యవసాయఅధికారి శ్రవణ్‌కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాప్‌వాళ్ళు ఎవరైనా కూడా యూరియా కొరతను సృష్టించవద్దని హెచ్చరించారు.లైసెన్స్‌లేకుండా విత్తనాలు, ఎరువులను అమ్మొద్దని ఆదేశించారు.విత్తనాలు రైతులు తీసుకున్న చోటనే వెంటనే వారికి రసీదు ఇవ్వాలని,రశీదు ఇవ్వని ఎడల వారిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు.రైతులు కూడా నకిలీ విత్తనాలను అమ్మేవారిని నమ్మొద్దని లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు.వారి వెంట ఏవో సైదానాయక్ ఉన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ సలీం కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని అశోక్‌నగర్ 39 వ వార్డులో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు.రఘువీర్ రెడ్డి ప్రాతినిధ్యంలో నల్గొండ పార్లమెంట్ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి చాంద్‌సుల్తానా, నియోజకవర్గయూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమాలుద్దీన్, రహెమాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్‌బాలునాయక్ సమక్షంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్‌గౌడ్, దేవరకొండజెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వందలాదిమంది కాంగ్రెస్‌లో చేరారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే బాలునాయక్ కార్యాలయం వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ నుండి వచ్చిన ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, దేవరకొండ జెడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్‌తో పాటు కౌన్సిలర్, మాజీ సర్పంచులకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ నుండి కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ జాలె నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాన్,లోకసాని శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాలనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక రాజీవ్ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.అనంతరం రక్తదానం శిబిరం నిర్వహించగా వంద మంది యువకులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పుడు ముందుండాలన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్కైలాబ్‌నాయక్, టీపీసీసీ సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య ,డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరిబాలు, కిసాన్ సెల్ సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, అర్జున్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, మోఅజ్ పందిరి అనిత, చల్లా నాగమ్మ, వెంకన్న రుణాల్ రెడ్డి, లావూరి రవి నాయక్, కోడి రెక్క ఇంద్ర కుమార్, మాజీ కౌన్సిలర్లు ఆలగడప గిరిధర్, బల్లురు శ్రీనివాస్ చెనగోని యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్ హడావత్ అశోక్‌నాయక్,కృష్ణ ,ఎంపీటీసీల జిల్లా కార్యదర్శి బెజ్జంసాయి, ఇజ్రాయిల్, జగ్గారెడ్డి,అబ్దుల్లా,పర్వేజ్‌ఖాన్, మంగ్యానాయక్, శేఖర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డంవేణు గోపాల్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సయ్య, ఎంపీటీసీ అహ్మద్,మాధవరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేందుకు...

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి



చిట్యాలటౌన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పేద ప్రజలకు ముప్పై ఐదు ఏళ్ళుగా సేవ చేసే సీపీ(ఐ)ఎం అభ్యర్థి యం డి జహంగీర్‌ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శనివారం నాడు సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేసే కూలీలతో కలిసి మాట్లాడారు.పెరిగే ధరలను అదుపు చేయలేని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.పేదల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సీపీ(ఐ)ఎం అభ్యర్థి యం డి జహంగీర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం మండల నాయకులు శీలా రాజయ్య, గ్రామ మాజీ సర్పంచ్ బూరుగు క్రిష్ణ వేణి, విజయ్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు పర్నె లక్ష్మమ్మ వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్సింహ, యాదమ్మ, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి, మారయ్య సైదులు, తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు

మునుగోడు : ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు ను ప్రజలు ఆదరించి సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. శనివారం మండలంలోని కొంపెల్లి, చల్మెడ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం)క్మి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు గ్రామాలలో రైతులు ,కార్మికులు ,కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు. భువనగిరి గడ్డపైన సిపిఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని అన్నారు. పేద ప్రజల న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య, గ్రామ కార్యదర్శి పగిళ్ల సైదులు, కొంక రాజయ్య, ఎట్టయ్య, జీడిమెట్ల సైదులు తదితరులు ఉన్నారు.



చండూరు

చండూరు : సీపీ(ఐ)ఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించాలని, కార్మికుల కోసం రైతుల కోసం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే పేదల అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీ(ఐ)ఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలోఇంటింటి ప్రచారం నిర్వహించడంతోపాటు, ఉపాధి హామీ కూలీలతో కలిసి ఎండీ. జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కార్మికుల కూలీల పక్షాన పోరాడే సీపీ(ఐ)ఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం నాయకులుకొత్తపల్లి వెంకన్న, ఈరగట్ల స్వామి, వెంకన్న, లింగమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్‌లపై పోరాడే గొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి కోరారు.శనివారం నాంపల్లి మండలంలోని నెమిళ్లగూడెం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లపై జరిగే దాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రోజు దాడులు జరుగుతూనే ఉన్నాయని, వాటిపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల పక్షాన పోరాడే జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ సలావుద్దీన్ హుస్సేన్, ఇస్మాయిల్, ఖాదర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



నిడమనూరు : కేంద్రంలోని మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక శక్తుల ఐక్యతను చాటుతూ ఏర్పాటైన ఇండియా కూటమి నల్లగొండ నియోజకవర్గ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రజలను కోరారు.నిడమనూరులో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్,కొంచెం శేఖర్,కోదండ చరణ్‌రాజు ,వింజమూరు శివ, ముత్యాల కేశవులు, బొడ్డు లింగయ్య, వింజమూరు పుల్లయ్య, శ్రీను, లక్ష్మయ్య సైలు వేణు, శంకరయ్య, దస్తగిరి, సత్యం, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న విద్యార్థి మృతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న మేకపోతుల మణికంఠ(16) ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంటర్ విద్యార్థి గత నెల 29న ఎలుకల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన విధితమే. కాగా శనివారం హైదరాబాద్ నిమ్స్ వైద్యశాలలో పరిస్థితివిషమించి మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎస్.ముత్తయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
ఆదివారం | మే 05, 2024 | www.navatelangana.com

పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని నాగారం బంగ్లా పోలింగ్‌స్టేషన్‌ను డీపీఓ సురేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను పోలింగ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ప్రశాంతమైన వాతా వరణంలో పోలింగ్ జరిగేలా చూడటమే తన కర్తవ్యమ న్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డికి ఐదు లక్షల మెజార్టీ రావడం ఖాయం

- రాష్ట్ర భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-మఠంపల్లి

ఈనెల 13న జరగబోయే ఎంపీ ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డి 5 లక్షలతో గెలవబోతున్నాడని రాష్ట్ర భారీనీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలకేంద్రంలో జరిగిన సభలో మాట్లాడుతూ మండలంలో పదివేల మెజార్టీ రావాలన్నారు.అందుకు సమన్వయ కమిటీని నియమించారు. కమ్యూనిస్టులను కలుపుకొని పోవాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో బీజేపీ రిజర్వేషన్లు రద్దుచేస్తుందని, మూడోసారి అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నాడన్నారు.రాష్ట్రంలో ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు.ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చారని, ఎన్నికల అనంతరం మరో 20 మంది రాబోతున్నారన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎంపీగా ఉన్నానని లిఫ్టులు, రహదారులు, కృష్ణానదిపై వంతెన నిర్మాణం చేపట్టానని, హుజూర్‌నగర్-మఠంపల్లి,తండాలకు లింకు రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని,ఎన్నికల అనంతరం పనులు ప్రారంభమవుతాయన్నారు. తాను ఎంపీగా పార్లమెంటులో రైల్వే లైన్లు,ప్రధాన రహదారి అభివృద్ధి చేసేందుకు కృషి చేశామన్నారు.బీజేపీ ప్రభుత్వంలో ముందుకు పోలేదన్నారు.రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను మంత్రిగా, రఘువీర్‌రెడ్డి ఎంపీగా ఇద్దరం కలిసి ప్రధాన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఇండ్లనిర్మాణానికి 6 లక్షలు,రేషన్ కార్డులు, పింఛన్లు,రైతు రుణమాఫీ,రైతుబంధు అందరికి అందిస్తామన్నారు. ఈసభలో కుందూరు జానారెడ్డి,నల్గొండ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు సామల శివారెడ్డి, పార్టీ అధ్యక్షులు మంజీనాయక్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ,వంటిపులి శ్రీనివాస్, ఆదూరి కిషోర్‌రెడ్డి, ఈడుపుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు,తన్నీరుమల్లికార్జున్, రామిశెట్టి అప్పారావు,బచ్చలకూరి బాబు,సింగారపు అరుణ సైదులు, ఎంపీపీ పార్వతి,సక్రు నాయక్, బాబు నాయక్, రామచంద్రయ్య, సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి,భూక్యా పాండునాయక్, మాలోత్ బాలూనాయక్, పోశనబోయినహుసేన్, శాఘంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, రన్‌మియా,సీపీఐ నాయకులు అమరవారపు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులకు ఓటేస్తే ప్రజల కోసం పనిచేసే సేవకుడు వస్తాడు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదగిరిరావు



నవతెలంగాణ-తుంగతుర్తి

కమ్యూనిస్టులకు ఓటు వేస్తే ప్రజల కోసం పనిచేసే సేవకున్ని ఎన్నుకోవడం జరుగుతుందని,మిగతా పార్టీల అభ్యర్థులు ఏనాడూ ప్రజల కోసం పోరాడిన చరిత్ర లేదని,వాళ్ళ వ్యాపారాలు పెంచుకోవడం తప్ప,ప్రజలకు ఎలాంటి మేలు జరగదని, సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టియాదగిరిరావు అన్నారు.శనివారం మండలపరిధిలోని వెంపటి,గొట్టిపర్తి గ్రామాలలో అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.దశాబ్దాల కాలంగా కమ్యూనిస్టులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంపీలుగా,ఎమ్మెల్యేలుగా ఉనికి చాటారని అదే స్ఫూర్తితో రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మన సత్తా చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కావున ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపుకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని,కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచి భారాలు మోపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు.కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్లు రద్దు చేయడం జరుగుతుందన్నారు.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు..ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,సీనియర్ నాయకురాలు తాటివిజయమ్మ, మండలనాయకులు బోనాలవెంకన్న, జాజుగళ్ళ ముత్తయ్య, జోగునూరి దేవరాజ్, సోమయ్య, వెంకన్న, అరుణ,సుశీల,వెంకటయ్య,విష్ణుమూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా!

- ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి మాజీమంత్రి ఆర్డీఆర్ బహిరంగ సవాల్
- విద్యాశాఖామంత్రిగా ఉండి కనీసం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెచ్చావా..?
- విద్యుత్ శాఖామంత్రిగా ఉండి సూర్యాపేటకు ఎన్ని సబ్ స్టేషన్లు తెచ్చావు??
- రెండెకరాల యజమానివైన నీకు రూ.2వేల కోట్లు ఎలా వచ్చాయి?



నవతెలంగాణ-చివ్వెంల

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి బహిరంగసవాల్ విసిరారు.విద్యాశాఖ మంత్రిగా ఉండి కనీసం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను తెచ్చావా అని ప్రశ్నించారు.విద్యుత్ శాఖ మంత్రిగా ఉండి సూర్యాపేటకు ఎన్ని సబ్‌స్టేషన్లు తెచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు.రెండెకరాల యజమానివైన నీకు రూ.2వేల కోట్లు ఎలా వచ్చావో తెలపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివ్వెంల మండలం ఉంద్రుగొండ, తుల్జారావుపేట, గుంపుల, తిరుమలగిరి, గుంజలూరు గ్రామాలలో పర్యటించిన మాజీమంత్రి, కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్‌కు ఓటేసి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. నాలుగు తరాలుగా కాంగ్రెస్‌ను నమ్ముకుని రాజకీయాల్లో ముందుకు సాగుతున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పున్న బీజేపీ యువతను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. దేవుని పేరు చెప్పుకొని బీజేపీ రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ కంటే ముందే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అంశాన్ని లేవనెత్తానన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఢిల్లీకి పిలిపించి కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవుతుందని హామీ ఇచ్చారని, ఆ హామీ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఉద్యమాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం రాలేదని కాంగ్రెస్ పార్టీ ఇస్తేనే వచ్చిందన్నారు. చెప్పిన ప్రతిహామీని అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పులవేణారెడ్డి,జిల్లా నాయకులు,చివ్వెంల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిలుకూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి అన్నారు. మండలంలోని రామాపురం, ఆర్లగూడెం, జానకినగర్‌తండా, దూదియాతండా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు శ్రీహరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పి.హనుమంతరావు, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు అమ్మనాయక్ పాల్గొన్నారు.

రైతులకు స్లోబైక్ రైడ్ పోటీలు



నవతెలంగాణ-మునగాల

సింజెంట పెస్టిసైడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం మునగాలలో రైతులకు స్లోబైక్ రైడ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులను ప్రోత్సహించే విధంగా గ్రామాల్లో పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ప్రథమ బహుమతి పాలబిందెల కిరణ్,రెండవ బహుమతి గడ్డం శివ, మూడో బహుమతి సిరికొండ నవీన్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు దేవరం శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండ గిరి, రాజేష్, నాగేశ్వర్‌రావు, సైదులు, వెంకన్న, రమేష్,వెంకటేశ్వర్లు,రాంబాబు, కంపెనీకి సిబ్బంది రమేష్, వెంకటేష్, కోటి పాల్గొన్నారు.

లక్ష్మీ ప్రసన్నకు విద్య భవిష్యత్ ప్రతిభా పురస్కారం

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన పేదింటి విద్యార్థిని లక్ష్మీప్రసన్న ప్రభుత్వ పాఠశాల గురుకులాలలో చదివి పదవ తరగతిలో 9.8 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా లక్ష్మీప్రసన్నను విద్యా భవిష్యత్ ప్రతిభా పురస్కారాల చైర్మెన్ అన్నెం స్రవంతినర్సింహారెడ్డి దంపతులు శనివారం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకముందు కూడా మంచి చదువు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఇట్లాంటి ఆణిముత్యాలు భవిష్యత్‌లో మంచి ప్రభుత్వ పనులలో ఐటీరంగంలో నిలవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అన్నెంపాపిరెడ్డి, లెక్చరర్లు వీరబాబు,భాస్కర్, రామయ్య, సీతయ్య, కొండలు, శ్రీను, ఆశీర్వాదం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఏప్రిల్ 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట్‌రెడ్డి కోరారు.మండల కేంద్రంలో మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ కులాల మధ్యమతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న బీజేపీని ఓడించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,సానబోయిన ఉపేందర్, నూకలగిరి ప్రసాద్‌రెడ్డి,తొండలనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మునగాల

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు.మండలంలోని కొక్కిరేణి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లకాలంలో ప్రజలు సొమ్మును జీఎస్టీపేరుతో పన్నుల రూపంలో వసూలు చేసి ఆసంపదను కొంతమంది పెట్టుబడుదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శి నందిగామ సైదులు,ఉపసర్పంచ్ రావులపెంట వెంకన్న, బ్రహ్మం, సింగిల్‌విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, వ్యవసాయ కార్మికసంఘం మండల ఉ పాధ్యక్షులు ములకలపల్లిసైదులు,నాగరాజు,డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్నసైదులు, గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్,నాగరాజు, పాల్గొన్నారు.

కిట్స్‌లో టెక్నోఫెస్ట్ ముగిసిన సంబురాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న టెక్నో2కె 24 ఫేస్ట్ సంబురాలు ముగిసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.గాంధీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ముగింపు సంబురాల సందర్భంగా కళాశాలకు చెందిన విద్యారినులచే సాంస్కృతిక కార్యక్రమాలను కనులపండుగగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలు,నాటకాలు, పాటలు ఫ్యాషన్ షో లాంటి ప్రోగ్రాములు ప్రదర్శించారు.ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల అకాడమీ డైరెక్టర్ సీహెచ్.నాగార్జున్‌రావు, అడ్వయిజర్లు అజాజ్,నరేష్‌రెడ్డి, వివిధ విభాగాధిపతులు రమేష్, జనార్దన్,స్రవంతి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించండి

నవతెలంగాణ-మద్దిరాల

ఈనెల 13న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక ఎన్నికల్లో కులం, మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే మతోన్మాద బీజేపీని ఓడించి సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్ పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని గోరంట్ల గ్రామంలో జరిగిన సోషల్‌మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా కులాలు,మతం పేరుతో ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తూ పబ్బం గడుపుతూ ఎన్నికల్లో గెలవాలని మతోన్మాద బీజేపీ చేస్తున్న కుటిల ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు.ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బలుగూరు మధు, సీపీఐ(ఎం) జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జె.నర్సింహారావు,గోరంట్ల శాఖ కార్యదర్శి దీకొండ ఉపేందర్, శాఖ నాయకులు పోలోజు సైదులు, దీకొండ రంగయ్య,కన్నె వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం హైదరాబాద్, ఖమ్మం, జనగం, సూర్యాపేటకు మధ్యన కేంద్రంగా ఉంటూ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రదేశం. వాణిజ్యపరంగా తిరుమలగిరి ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతానికి నిత్యం వేలాది మంది ప్రజలు రావడం పోవడం జరుగుతుంది కానీ అంతా మంచి అభివృద్ధి చెందిన తిరుమలగిరి క్రాస్‌రోడ్‌లో ప్రయాణికులకు నిలువ నీడ లేక, తాగునీరు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు బస్‌షెల్టర్ లేక రోజురోజుకు ఎండ తీవ్రత పెరిగిపోతున్న నీడ లేకపోవడంతో ఎండలోనే నిలవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎండలో నిలుచున్న ప్రయాణికులు, లేని త్రాగునీటి సౌకర్యాన్ని చూసి స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ప్రయాణికుల సౌకర్యార్థం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే చలువపందిళ్లతో తాత్కాలిక బస్‌షెల్టర్ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

క్యామ మల్లేశ్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్త మాజీ శాసన సభ్యులు గాధరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపు కోసం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లిరఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్,మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్,మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్,పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ నర్సింహారెడ్డి, యాకుబ్‌నాయక్, కందుకూరి బాబు, కొమ్ము భిక్షం, బర్ల వెంకన్న, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు గొలుసుల మల్లయ్య, కన్నెబోయినసోమయ్య, భూతం రవి తదితరులు పాల్గొన్నారు.

మరో 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారు

నవతెలంగాణ-గరిడేపల్లి



పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి మరో 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్‌కు 5 లక్షల మెజారిటీయే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇవి భారతదేశానికి దశ,దిశ మార్చే ఎన్నికలని, పదేండ్లుగా కేంద్రంలో బీజేపీ, మోడీ ప్రభుత్వం దేశాన్ని విచ్ఛిన్నం చేశాయన్నారు.దేశాన్ని మతపరంగా విభజించి అల్లకల్లోలాలు సృష్టించిందన్నారు. బీజేపీ,ఆర్ఎస్ఎస్‌లు రిజర్వేషన్లు తీసేసే కుట్రలు చేస్తున్నాయని, బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను తీసేయడానికి వారు ప్రయత్నిస్తున్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన పెంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్‌నాయక్, సీపీఐ కార్యదర్శి పొకల వెంకటేశ్వర్లు,ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, సాముల శివారెడ్డి, చక్రధర్‌రావు, పార్టీ మండలఅధ్యక్షులు అంజన్‌రెడ్డి, రంగనాథ్, రామాంజి,సుందరి నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పస్తాల గ్రామంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కలెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో శనివారం ఇంటింటిప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, కూరం వెంకన్న, కుంటపల్లి సుధాకర్, వడ్లకొండ రాములు, మొగలగాని అనిల్, జిల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

వికాస్ ఫార్మసీ కాలేజీలో 'అపోలో గ్రూప్ వారి క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఎంపిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



మండలపరిధిలోని రాయనిగూడెం సమీపంలో గల వికాస్ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో శనివారం హైదరాబాద్ అపోలో ఆస్పత్రి గ్రూప్ యాజమాన్యం వారు 'క్యాంపస్ ప్లేస్‌మెంట్' ఎంపికలు జరిపారు.ఈ సందర్భంగా బీఫార్మసీ ఫైనలియర్ విద్యార్థులు సుమారు 40 మందికి ఫార్మాసిస్టులుగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తూ నియామకపత్రాలు అందజేశారు.ఎంపికైన విద్యార్థులు వచ్చేనెలలో పరీక్షలు ముగిశాక ఉద్యోగాల్లో చేరాల్సి ఉంటుందన్నారు.వీరికి మొదటి ఆరునెలల పాటు నెలకు రూ.18 వేలు వేతనంగా చెల్లిస్తారన్నారు.ఆ తర్వాత వారి ప్రతిభను బట్టి జీతాలను పెంచుతామన్నారు.ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు శనివారం ఉదయం రాత పరీక్ష, మధ్యాహ్నం మౌఖిక పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అపోలో ఆస్పత్రి యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆడెపు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిశోర్, డాక్టర్ నీలమ్మ సీనియర్ అధ్యాపకులు నటేష్,పాతర్లపాడు, పరిపాలనాధికారి దేవులపల్లి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వాడవాడల్లో జరుపుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.



మండలపరిధిలోని వెలిదండ గ్రామంలో ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చికాగో నగరంలో 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా పోరాడి ఎనిమిది గంటల పని విధానం కావాలని, పోరాడిన అమరుల త్యాగం వల్ల పని హక్కులు సాధించుకున్నామన్నారు. దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు యానాలసోమయ్య, అంబటి భిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి కాశయ్య కొక్కిరేణి శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, డీవైఎఫ్ఐ నాయకులు సైదులు, యానాలరామారావు, గోపి, భిక్షం, పుట్టలలక్ష్మయ్య, గుండెపురి సైదులు, సకినాలవెంకన్న, పెదవెంకన్న సైదులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఎంపీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-పాలకవీడు

నల్లగొండ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జానారెడ్డి, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిలు పాలకీడు మండలం జానపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించి బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండలానికి అనేక హామీలను ఇచ్చారు. ఆయకట్టు చివరి ప్రాంత రైతుల చిరకాల ఆంక్ష, లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తామని తెలిపారు.మతసామరాష్ట్యానికి ప్రతీకైన జాన్పాడు దర్గా అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. ఎంపీపీ గోపాల్‌నాయక్ మండలంలో ప్రధాన అంశాలైన, జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం, రైల్వే నిర్మాణంలో నష్టపోయిన రైతాంగానికి పరిహారం, తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.మండలం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని, సీపీఐ(ఎం),సీపీఐ పార్టీల సహకారాన్ని పూర్తిస్థాయిలో తీసుకోవాలని స్థానిక నాయకత్వానికి మంత్రి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, మండల అధ్యక్షుడు సుబ్బారావు, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి అనంత ప్రకాష్, మాజీ జెడ్పీటీసీ ముశం నర్సింహ, ఎంపీటీసీలు దొంగలు వెంకటయ్య, ఉపేందర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహారావు, జితేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తీగల శేషిరెడ్డి, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమాలకు విపక్షాలు ఖాళీ

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి విపక్షాలు ఖాళీ అవుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తన నివాసంలో తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చందా వెంకన్నతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని గ్రామాల నుండి విపక్షాలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పాలకుర్తి రాజయ్య,తుంగతుర్తి పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తిరుమలప్రగడ కిషన్‌రావు పాల్గొన్నారు.



వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నెల1 వ తేది నుండి 31 వ తేది వరకు 12 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలకు వేసవి క్రీడా శిక్షణ ప్రారంభించినట్టు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కే ధనుంజనేయులు తెలిపారు. శనివారం మండలంలోని అనాజిపురం గ్రామంను ఖో-ఖో క్రీడ శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసినట్లు,క్యాంప్ నిర్వహణ అధికారిగా పిట్టల అంజయ్యను నియమించినట్లు తెలిపారు. ప్రతిరోజు క్రీడలు ఉదయం:6:30 నుండి 8:30 వరకు, సాయంత్రం 5నుండి7 గంటల వరకు కొనసాగుతాయని, వేసవి క్రీడా ఉచిత శిక్షణ నాల్గవరోజు సందర్భంగా క్యాంపులో శిక్షణ పొందుతున్న 90 మంది క్రీడాకారులకు. గ్రామ నివాసి అయిన ఆవుసలి సత్తయ్య పంతులు కుమార్తె అయిన అంతరపు అరుణశ్రీవెంకటేశ్వర్ రావు క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు అల్పాహారం గా బిస్కెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ అయిన కదారి కృష్ణ , సీనియర్ క్రీడాకారుడైన పిట్టల శ్రీశైలం, గునుగుంట్ల బాలకృష్ణ, కుంచం సాయి,యువత పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ - మోటకొండూర్



కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో 209 వ బూత్ లోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ లివంగపల్లి మహేందర్, ఆనంతుల నవీన్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ ,భాస్కరుని రఘునాథ రాజు, మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, సిరబోయిన మల్లేష్ యాదవ్, మహిళా మండల అధ్యక్షులు బోయిని జాన్సీ, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లివంగపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చౌటుప్పల్

పేదల పెన్నిధి, కష్టజీవులు, కార్మికుల పక్షపాతి ఎమ్‌డి.జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్ అధ్యక్షతన మున్సిపల్ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీతారాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడి కార్పొరేట్ శక్తులను బాగుచేయడానికి ప్రజల ఆస్తులను మొత్తం కొల్లగొట్టి వారి చేతుల్లో పెట్టాడని విమర్శించారు. మోడి ప్రధానమంత్రి హెూదాలో ఉండి అనేక రకాల తప్పుడు ప్రచారాలు చేస్తూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. దేశంలో పదేళ్ల నరేంద్ర మోడి పాలనలో బీజేపీ దుర్మార్గమైన విధానాలను అవలంబించిందన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే విధానాలను అమలుపర్చిందన్నారు. ధరల మీద ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించిన బీజేపీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అప్పగించారని తెలిపారు. ప్రజలపై పన్నుల భారం మోపడం, దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెట్టడమే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలుచేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్ 35 ఏళ్లుగా విద్యార్థి దశ నుండి పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. జహంగీర్‌కు అన్ని వర్గాల ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నందిపాటి మనోహర్, రమ్య, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల రమేశ్, శ్రీను, కలకుంట్ల శివకుమార్, అమరావతి, ఆకుల యాదమ్మ, చింతకింది పాండు, భావండ్లపల్లి స్వామి, నెల్లికంటి నర్సింహా, ఎర్ర ఊషయ్య పర్నె ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు రాజు, బొమ్మకంటి కృష్ణ, దాడి సురేందర్‌రెడ్డి, ఎమ్‌డి.పాషాబాయి, హాజీబాబా, చీకూరి ఈదయ్య సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, వీరమల్ల యాదయ్య పాల్గొన్నారు.

2141 పోలింగ్ కేంద్రాలకు ..

ఈవీఎం యంత్రాలు కేటాయింపు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే



నవతెలంగాణ-భువనగిరి

రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. శనివారం కలెక్టరేటు కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ కేంద్రాలకు రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించినట్టు చెప్పారు. 25 శాతం అదనంగా అదనంగా బాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వివిప్యాట్లు కేటాయించామన్నారు. మొత్తం 2141 పోలింగ్ కేంద్రాలకు 8023 బ్యాలెట్ యూనిట్లు, 2673 కంట్రోల్ యూనిట్లు, 2994 వివిప్యాట్లు కేటాయించినట్టు చెప్పారు. ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 343 పోలింగ్ కేంద్రాలకు 1287 బ్యాలెట్ యూనిట్లు, 428 కంట్రోల్ యూనిట్లు, 480 వివిప్యాట్లు,మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు 1188 బ్యాలెట్ యూనిట్లు, 396 కంట్రోల్ యూనిట్లు, 443 వివిప్యాట్లు,లభువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్కు సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 963 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 359 వివిప్యాట్లు, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు 1164 బ్యాలెట్ యూనిట్లు, 388 కంట్రోల్ యూనిట్లు, 435 వివిప్యాట్లు, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 326 పోలింగే కేంద్రాలకు 1221 బ్యాలెట్ యూనిట్లు, 407 కంట్రోల్ యూనిట్లు, 456 వివిప్యాట్లు,ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 1158 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 432 వివిప్యాట్లు,,జనగాం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 278 పోలింగ్ కేంద్రాలకు 1042 బ్యాలెట్ యూనిట్లు, 347 కంట్రోల్ యూనిట్లు, 389 వివిప్యాట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి ఇబ్రహింపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలోని గురునానక్ ఇనిస్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి చండూరులోని డాన్ బాస్కో జూనియర్ కాలేజీలో, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి అరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజీలో, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాములో, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఆలేరు ఇండోర్ స్టేడియంలో, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి జనగాం లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఇవిఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో జరిగిన మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఇవిఎం యంత్రాలను సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగింది. ఇప్పుడు రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. అమరేందర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్. లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య, ఇబ్రహింపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఇడిఎం. సాయి కుమార్ పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-మోటకొండూర్



బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల ర్టీ అధ్యక్షులు బొట్ల యాదగిరి అధ్యక్షతన శనివారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సుదగాని హరీశంకర్ గౌడ్, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ అనంతుల జంగారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి క్రిష్ణ , పట్టణ అధ్యక్షులు భూమండ్ల యాదయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్రు, నాయకులు జీవికపల్లి వెంకటేష్ శీ రేగు నాగులు, తదితరలు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరుద్యోగులను పట్టించుకోలేదు

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-రామన్నపేట

పట్టభద్రుల ఓట్లతో ఎమ్మెల్సీగా గెలిచి నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించలేదని, నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా నిస్వార్థమైన సేవ చేస్తున్నారని, తన దగ్గరకు వచ్చి బాధితుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తున్నారని ఇది అందరికీ తెలిసిన విషయమేనని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిఎన్నికలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో, అవినీతి సొమ్ముతో గెలుపొందాడని విమర్శించారు. ప్రస్తుతపట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

విస్తృతంగా ప్రచారం చేస్తున్న సీపీఐ(ఎం)

- ఇంటింటి ప్రచారంలో నిమగ్నమైన క్యాడర్
- ఎండలకు ఎదురేగుతున్న అభ్యర్థి, కార్యకర్తలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ అభ్యర్థి జహంగీర్ తో పాటు,ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎండలకు ఎదురేది విస్తృత ప్రచారం చేస్తున్నారు.అభ్యర్థితో పాటు గ్రామస్థాయి కార్యకర్తల వరకు గెలుపు బాధ్యతలను భుజాన వేసుకొని ప్రచారం చేస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో పాటు, పని ప్రదేశాలకు వెళ్లి ఉపాధి హామీ, వ్యవసాయ కూలీలను,రైతులను,చిరు, మధ్యతరగతి వ్యాపారులను కలిసి సత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్నారు.ప్రశ్నించే గొంతుక చట్టసభల్లో ఉంటే జరగబోయే ఉపయోగాలు వివరిస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థి, యువజన, మహిళ, కార్మిక, రైతు తదితర సంఘాల ఆధ్వర్యంలో ఎవరికి వారే ఎన్నికల ప్రచారంలో మునిగిపోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు వారు నిర్వహించే రోడ్ షోలకు రూ. 200 నుంచి 500 వరకు కూలి ఇచ్చి ప్రజలను తరలిస్తున్నారు.సీపీఐ(ఎం) నాయకులు,కార్యకర్తలు ఎండలకు ఎదురే గుతూ గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల తో పోల్చితే మొదటి నుంచి ముందు వరుసలోనే ఉన్నారు.ఆ పార్టీ కేంద్ర కమిటీ అభ్యర్థిత ప్రకటించిన వెంటనే నియోజకవర్గాల వారీగా



విస్తృత సమావేశాలు నిర్వహించారు.విస్తృత స్థాయి సమావేశాల్లో నాయకుల ఆదేశాల మేరకు జిల్ల,మండల,గ్రామ శాఖలు సమావేశం నిర్వహించి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు.అభ్యర్థి ఎండి జహంగీర్ నిరుపేద సమస్యలను ఎజెండాగా చేసుకుని భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను ఇప్పటికే చుట్టుముట్టేశారు.గత మూడు పర్యాయాలు ఈ ప్రాంతం ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,బూర నర్సయ్య గౌడ్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలు ఇచ్చిన పదవులు అనుభవించారే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి వారు చేసిన నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు. ప్రస్తుతం పదవుల కోసం పార్టీలు మారి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్,బిజెపి అభ్యర్థి బూర నరయ్య గౌడ్,నూతనంగా పదవి కాంక్షతో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ఆస్తులు, అంతస్తులు, డబ్బులు తప్ప ప్రజల పక్షాన పోరాడిన చరిత్ర లేదని ప్రచారం చేస్తున్నారు. డబ్బు మద్యం లేకుండా తనపై గెలిచే సత్తా వీళ్ళకు ఉందా అంటూ ప్రచారంలో నిలదీస్తున్నారు. వాళ్లకున్న మెరిట్స్ ఏందో!నాకు లేనిదేందో ప్రజలే తేల్చుకోవాలన్నారు. నాకు టిక్కెట్ ఇచ్చిన పార్టీ దగ్గర నా దగ్గర డబ్బులు లేవు. డబ్బులతో ఓట్లు కొనాలనేదే మా పార్టీ నిబంధనకు విరుద్ధం.కానీ పోరాడే శక్తి, ప్రభుత్వాలను నిలదీసే శక్తి టన్నుల కొద్ది ఉంది అంటూ ఊపు నిచ్చే ప్రసంగాలు చేస్తున్నారు.ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.

సమస్యలపై ఏ కరువు

నియోజకవర్గంలో ఏళ్ల తరబడిగా నిర్మాణానికి నోచుకోని డిండి ఎత్తిపోతల పథకం,చర్లగూడెం ప్రాజెక్టు, రాచకొండ ఎత్తిపోతలు,పరిశ్రమల కాలుష్యం,బ్రాహ్మణ వెళ్ళాముల,దేవాదుల, బస్వాపురం,గంధమల్ల అంటే అనేకం అసంపూర్తి ప్రాజెక్టుల నిర్మాణం,మూసి ప్రక్షాళన వంటి అనేక పరిశ్రమలు ఈ ప్రాంత ప్రజలను వేధిస్తున్న పట్టించుకోని పాలకులకు ఓట్లు ఎందుకు చేయాలి అంటున్నారు. కనీసం ఈ ప్రాజెక్టుల గురించి వారు చట్టసభల్లో మాట్లాడారా అని ప్రశ్నిస్తున్నారు. తనను గెలిపిస్తే వీటన్నిటిని పూర్తిచేసే వరకు ప్రభుత్వంపై కొట్లాడు తానంటున్నారు.

మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మోటకొండూర్

మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.ఇందిరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండల వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు హాజరై సమస్యలు, అభివృద్ధి పనులపై సమీక్షించారు.

'క్యామ మల్లేష్‌ను గెలిపించాలి'

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని భువనగిరి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆంబోతు కిరణ్ కోరారు. శనివారం పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయం లో బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యామ మల్లేష్ గెలుపు కోసం కార్యకర్తలు అంతా కష్టపడి అధిక మెజార్టీతోని గెలిపించాలని,



పట్టణంలో రేపటినుండి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ జిల్లా మాజీ అధ్యక్షులు కొల్పుల అమరేందర్. మున్సిపల్ మాజీ చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు చింతల కిష్టయ్య పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్. కౌన్సిలర్లు, ఎండి. అజీమ్. కదారి వినోద్.కో ఆప్షన్ నెంబర్లు, బూతుల నాయకులు పాల్గొన్నారు.

యాదాద్రీశుని ఏప్రిల్ ఆదాయం

రూ.15 కోట్లా 64 లక్షలు

- భక్తుల సౌకర్యమే మొదటి ప్రాధాన్యత
- ఈవో భాస్కరరావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఒక్క నెలలోనే 15 కోట్ల 64 లక్షల 5 వేల 949 రూపాయల ఆదాయం సమకురినట్టు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.భక్తుల సౌకర్యమే మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.భక్తులకు ప్రసాదం కొనడం ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా నూతన ప్రసాద టికెట్ల కౌంటర్ ను ఏర్పాటు చేశామన్నారు.భక్తుల సౌకర్యార్థం కొండపైన బస్టాండ్ లో సమాచార కేంద్రం ను ఏర్పాటు చేశామన్నారు వెసవి సందర్భంగా భక్తులకు ఇబ్బంది రాకుండా దాతల సహాయంతో చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో నిర్వహించే నిత్య కైంకార్యాలు ఆహ్లాద భరితం గా భక్తులకు వినిపించేందుకు ప్రత్యేక దివ్యవాణి ఏర్పాటు చేసి కొండపైన వివిధ ప్రాంతాలలో ఘాట్ రోడ్డు వెంట మైకులను స్పీకర్లను ఏర్పాటు చేశామన్నారు. క్యూ లైన్ల లో వాల్మోటింగ్ ఫ్యాన్ ఏర్పాటు చేశామన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం ఒక్క ఏప్రిల్ నెలలోనే 396 బస్సుల ద్వారా 98 25 ట్రిప్పులతో ఎనిమిది లక్షల మందిని కొండపైకి కొండ కిందికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించామన్నారు.ఏప్రిల్ నెలలో వచ్చిన ఆదాయంలో బ్రేక్ దర్శనం ద్వారా 69,10,200 విఐపి దర్శనం ద్వారా 96,50 ,650 అర్జిత సేవలు ద్వారా కోటి 34 లక్షల 56,85, రథమండపం ద్వారా 43 లక్షల 37,300, ప్రసాద విక్రయం ద్వారా మూడు కోట్ల ఐదు లక్షల 8630 ,హుండి ద్వారా రెండు కోట్ల 33 లక్షల 53,382 విచారణ శాఖ ద్వారా 24 లక్షల 37,718 ఇతరాల ద్వారా ఐదు కోట్ల 58 లక్షల 51 వెయ్యి 254 వచ్చినట్లు ఆయన వివరించారు.

యాదాద్రీశున్ని దర్శించుకున్న విద్యాశాఖ కమిషనర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



రాష్ట విద్యాశాఖ కమిషనర్ ఐఎఎస్ దేవ సేన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని శనివారం దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా దేవస్థానం ఈవో భాస్కర్ రావు ప్రసాదాలను అందచేశారు.

నవభారత్ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పట్టణ కేంద్రంలోని ఏఆర్ గార్డెన్స్ లో నవభారత్ డిగ్రీ పీజీ కళాశాల వీడ్కోలు, స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మెన్ సుకుమార్ రెడ్డి , కరస్పాండెంట్ .సుభాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ మార్గంలో కష్టపడితే జీవితంలో గొప్ప వ్యక్తులుగా స్థిరపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్,అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్,అధ్యాపకులు పద్మ, శ్రీధర్,సంతోష్, శంకర్,సాత్విక, నవనీత,భావిక, ధరణి, స్పందన, ఫూల్ చాంద్, నరేందర్ పాల్గొన్నారు.



అవినీతి బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలి



సంస్థాన్‌నారాయణపురం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అవినీతి బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, వీరబాబు కోరారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని శేరిగూడ పుట్టపాక గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడే. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. శేరి గూడెంలో నిర్వహించిన ప్రచారంలో జిల్లా నాయకులు గుంటోజు శ్రీనివాస్ చారి,శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్, కర్తల బిక్షమయ్య, ముడుపు రాఘవరెడ్డి, సింగం నరసింహ, బద్దం నర్సిరెడ్డి,బద్దం మల్లారెడ్డి, ఎలిమినేటి బస్వారెడ్డి, బండారు మల్లారెడ్డి, పుట్టపాకలో నిర్వహించిన ప్రచారంలో సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు, గ్రామ శాఖ కార్యదర్శి



భువనగిరిఅర్బన్

పిట్ట రాములు, వార్డ్ నెంబర్ కొత్త శ్రీకాంత్,మర్రి జంగారెడ్డి,అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్,చుక్కరవి,గురు ముత్తయ్య పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్ : కార్పొరేట్ మతోన్మాద అవినీతి బిజెపిని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. పట్టణ కేంద్రంలోని శనివారం రహహిడినగర్, బంజారాహిల్స్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతోన్మాద భావజాలంతో బావోద్వేగాన్ని రెచ్చగొట్టి దేశంలో ఆశాంతి అలజడి పెంచి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ చూస్తోందనిన్నారు.ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించిన బీజేపీని ఓడించాలని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బండెల ఎల్లయ్య, వనం రాజు, చింతల శివ, వల్దాస్ అంజయ్య, కొత్త లక్ష్మయ్య, కల్లూరి నాగమణి, బోడ భాగ్య, మారన్న,మల్లేష్, అజయ్ బాబూ రెడ్డి మల్లేష్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి

భూదాన్‌పోచంపల్లి : సీపీఐ(ఎం) ఎంపీఅభ్యర్థి ఎండి . జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ మండలంలో శనివారం పట్టణకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రచార జాత వాహనాన్ని గ్రామాలలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఎంఎ అభ్యర్థి జహంగీర్ నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి గత 35 సంవత్సరాల నుండి ప్రజా ఉద్యమాలే తన జీవిత ఆశయంగా పనిచేస్తున్న వ్యక్తి అని తెలిపారు. అలాంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపిస్తే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా కార్మిక విధానాలకు ఎప్పటికప్పుడు ఎండగడ్తారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ మండలం



చౌటుప్పల్‌రూరల్

అస్సోనిగూడెం,ఎస్ లింగోటం చౌటుప్పల్ టౌన్ లక్కారం కైతాపురం గ్రామాలలో శనివారం భువనగిరి పార్లమెంటరీ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి .జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు వికలాంగుల కుటుంబాలు ఓట్లు వేసి ఎన్నికలలో గెలిపించాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రచారంలో మాట్లాడుతూ వికలాంగుల సమస్య పరిష్కారం కావాలంటే ఎండి జహంగీర్ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై కేసారం గ్రామ కార్యదర్శి ఎస్.కె అమీర్ ఎస్ లింగోటం, గ్రామ నాయకులు వనం శ్రీనివాసులు ,చౌటుప్పల్ టౌన్ నాయకులు గడ్డం వెంకటేశం ,లక్కారం గ్రామం నాయకురాలు యాదమ్మ రఘుపతి రెడ్డి కైతపురం గ్రామ నాయకుల శ్రీశైలం, సరిత పాల్గొన్నారు.



చౌటుప్పల్

చౌటుప్పల్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 9,10 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. అనంతరం అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా గొంతుక సీపీఐ(ఎం) అభ్యర్థి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. . సీపీఐ(ఎం) అభ్యర్థిని పార్లమెంట్‌కు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలకుంట్ల శివకుమార్, నెల్లికంటి నర్సింహా, చింతకింది పాండు, రమ్య, అమరావతి పాల్గొన్నారు.



రామన్నపేట

రామన్నపేట : భారతదేశం, భారతదేశ ప్రజలందరు భద్రంగా ఉండాలంటే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాలని, వారిని గెలిపించి సభలకు పంపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. మండలంలోని లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాలలో శనివారం పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ మండల నివాసి, నిస్వార్థపరుడు, నిజాయితీవంతుడు, ప్రజ ఉద్యమకారుడని, ఆయన ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీల ఐలయ్య మెడబోయిన మమత, బోయిని ఆనంద్, గంటపాక శివ, ఈర్ల పల్లి ముత్యాలు, కళాకారులు పాల్గొన్నారు.

ఉరుమడ్లలో గుత్తా అమిత్ రెడ్డి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో లోని ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్ళి వారి యొక్క సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పొలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య రూపని యాదయ్య,గుత్తా రవీందర్ రెడ్డి, మేడబొయున శ్రీనివాస్ , గంగాపురం వెంకన్న, బోయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రజక కులస్తులకు అండగా ప్రభుత్వం

- రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రజక కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ రజక సంఘం అధ్యక్షులు జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి రజకవృత్తిదారులు తమ దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు .పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెం శ్రీనివాస్,రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్తయ్య,దుగ్గి వర్మ ఉషశ్రీ, చిక్కుళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నగదు బదులు వట్టిదేనా..?

- డీడీలు తీసిన 342 కాపరులు
- అప్పులు చేసి మరి డిడీలు తీసిన కాపరులు
- ఇంకా 13,175 మంది ఎదురుచూపులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకం 2018 సంవత్సరం నుంచి ఇంకా కొనసాగుతూనే ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 32,000 మంది గొర్రెల మేకల పెంపకం దారులు అర్హులుగా ప్రభుత్వం గుర్తించి, గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ సమక్షంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేసి, సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. కానీ మొదటి విడతగా 16,000 మందికి మాత్రమే పిచ్చి చేతులు దులుపుపోగా, మళ్లీ మునుగోడు ఎన్నికలు 2022లో జరుగగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నగదు బదిలీ పథకంగా ప్రకటించారు. వెంటనే జమ చేశారు. కానీ ఎలక్షన్ కోడ్ ఉందని ఆ డబ్బులను ఖర్చు చేయకుండా నిలువరించారు. అనంతరం ఎలక్షన్లు అయిపోగానే మునుగోడు తప్ప ఎక్కడ కూడా గొర్రెల పంపిణీ చేయలేదు. గొర్రెల కాపర్లు ఈ పథకాన్ని నగదు బదిలీ చేపట్టి అకౌంటులలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ మాత్రం పాత పద్ధతిని అనుసరిస్తామని చెప్పడం అంతలోనే 2023లో ఎన్నికలు జరుగగా నూతన గవర్నమెంట్ అధికారంలోకి వచ్చింది. గొర్రె కాపర్లు నగదు బదిలీ చేస్తారా, లేదని అయోమయ పరిస్థితిలో ఎదురుచూస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా లబ్దిదారుల వివరాలు ఇలా.....

జిల్లా వ్యాప్తంగా 342 మంది లబ్దిదారులు అప్పులు చేసి మరి, ప్రతి యూనిట్ కు ?43,750 రూపాయల చొప్పున మొత్తం ?1,49,62,500 రూపాయలు యాక్సిస్ బ్యాంక్ యాదాద్రి జిల్లా కలెక్టర్ ఖాతాలో నగదు జమ చేసి 8 నెలలుగా గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

జిల్లాలో 13715 మంది అర్హులకు అందాలి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి విడుదల 16 వేల మందికి పంపిణీ చేయగా, రెండో విడతలో 1000 మందికి పైగా లబ్ధిదారులకు పంపిణీ చేయగా, ఇంకా 13,715 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది. మీరందరూ గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ నగదు బదిలీ ద్వారా గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గొర్రెల కాపర్ల డిమాండ్లు ఇలా.....

50 సం.లు గల వారికి వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని,ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు,రోగాల వల్ల అనేక గొర్రెలు, కాపరులు చనిపోతున్నందున ఉచిత గొర్రెల బీమా పథకం ప్రవేశపెట్టి చనిపోయిన ప్రతి గొర్రెకు ?12000 రూపాయలు చొప్పున నష్టపరిహారం, కాపరులకు ?10,00,000 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి జీవాలకు ఉచిత వైద్య సేవలు విస్తృతపరచాలని, 1016, 559, 61తదితర జీవోలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతున్నారు.



ప్రభుత్వ ఆదేశాలమేరకు గొర్రెలను పంపిణీచేస్తాం
జిల్లా పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్ వి సదానందం

ప్రభుత్వ ఆదేశాల మేరకు గొర్ల పంపిణీ చేస్తాం. 342 మంది డిడి లు చెల్లించినట్లు,వారికి ప్రభుత్వ ఆదేశాల మీద అవసరమైతే గొర్రెలు పంపిణీ, లేదా డబ్బులు రిటన్ ఇస్తాం.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వేగవంతం కొనుగోళ్లు చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు, హమాలీ కార్మికులతో కలసి స్థానిక తహసిల్దార్ ఆందోళన నిర్వహించి, సీనియర్ అసిస్టెంట్ గాలయ్యకు వినతి పత్రాన్ని అందజేశా. అనంతరం ఆయన మాట్లాడుతూ లారీ లోడ్ చేసిన దాన్యం మిల్లర్ల టార్గెట్ పూర్తి కావడంతో మిల్లర్లు తీసుకోకపోవడం బాధాకర మన్నారు. మండలంలో ఇప్పటికీ 50శాతం మాత్రమే కొనుగోలు పూర్తయ్యాయి అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించి మార్కెట్లలో దాన్యం పోసి నెలల తరబడి కాపలా ఉండాల్సివస్తుందన్నారు. పట్టాల కిరాయి పెరిగి రైతులకు భారం అవుతుందన్నారు. హమాలి కార్మికులకు కనీసం కూలీ పడక వేరే పనికి వెల్లలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. రైస్ మిల్లులు అలాట్ చేయడంలో ప్రభుత్వ అధికారులు వైఫల్యం చెందడంతో క్షేత్ర స్థాయి పరిశీలన చేయకపోవడంతో సమస్య తీవ్రంగా మారిందన్నారు. మండలంలో 26 కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిఐటియు నాయకులు గొరిగె సోములు, హమాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూడిద భిక్షం, నాయకులు నీల ఐలయ్య, ఎర్ర కాటమయ్య, హమాలీ సంఘం నాయకులు చిట్టిమల్ల సుదర్శన్, అంబాల నర్సింహ్మా, సల్ల గిరి, బొక్క మాదవరెడ్డి, ఆవనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-కోదాదరూరల్



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పార సీతయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సుందరయ్య బావన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్లస మావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ పదేండ్ల పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు.ప్రశ్నించే గొంతుకలపై అక్రమకేసులు పెడుతున్నారని విమర్శించారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినమోడీప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి అకౌంట్‌లో 12 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పినేటికీ చేయలేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ, అదానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు, జుట్టుకొండ బసవయ్య,బెల్లంకొండ సత్యనారాయణ,కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శిపాలూరి సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరావు, పట్టణ కౌన్సిలర్ గంధం యాదగిరి, షేక్ షాబుద్దీన్, మునగాల,అనంతగిరి కోదాడ మండలాల కార్యదర్శులు చందా చంద్రయ్య,రాపోలు సూర్యనారాయణ, అలసగాని బ్రహ్మయ్య, నాయకులుకురుట్ల శ్రీను, సోమపంగు రాధాకృష్ణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల నిర్వహణకు నాణ్యమైన శిక్షణ అందిచాలి

- శిక్షణాలకు హాజరుకాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
- ఫెసిలిటేషన్ సెంటర్లలో చేసిన ఏర్పాట్లకు ఉద్యోగుల అభినందనలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



లోక్‌సభ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కై ఫెసిలిటేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. శనివారం ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యాపేట నియోజక వర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులు అలాగే ఉద్యోగులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికై ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజక కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకై పి.ఓ, ఏ.పి.ఓ లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.ఆయా నియోజక పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్‌కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఈ నెల 3 నుండి 8 వరకు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తమ పోస్టల్‌బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 275 వరకు ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు.అదేవిదంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల శిక్షణా తరగతులు హాజరు కానీ సిబ్బందికి చివరి అవకాశంగా ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణకు హాజరుకావాలన్నారు. లేనిపక్షంలో షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బంది కొరకు ఉద్యోగులకు చేసిన ఏర్పాట్ల పట్ల సూర్యాపేట ఆర్డీఓను,తహసీల్దార్ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్లు సూర్యాపేట శ్యామ్‌సుందర్‌రెడ్డి, చివ్వెంల కృష్ణయ్య, పెన్‌పహాడ్ మహేందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది, ఎస్ఎల్ఎంటీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీనే దేశానికి శ్రీరామరక్ష

నవతెలంగాణరామన్నపేట

మతం పేరుతో ప్రజలలో వైశ్యామ్యాలను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్య భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ సమన్వయకర్త సూరం దినేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, ఇప్పటికే ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ సభ్యులు మొహమ్మద్ రెహాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, నాయకులు జెల్ల వెంకటేశం, మహమ్మద్ నాసర్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, మీర్జా బషీర్ బేగ్, కేశవదాసు వెంకటేశం, అముదా లక్ష్మణ్, కొత్తపల్లి అబ్రహం కుమార్, మొహమ్మద్ మహబూబ్ అలీ, కోట సుధాకర్, గురుకు శివ, మేడి శంకరయ్య, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కోరుతూ మండలంలోని పుట్టగూడెం తండాలో శనివారం డోర్ టు డోర్ ప్రచారం చేయడం తో పాటు ఉపాధిహామీ కూలీల వద్ద కూడా ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్టి సేల్ జిల్లా అధ్యక్షులు మూడవత్ రాంజీ నాయక్ ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాలోత్ విట్టల్ నాయక్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్ నాయక్ ,రాజాపేట మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా మాన్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్, మూడవత్ హీరాలాల్ నాయక్ ,మాలోత్ జితేందర్ నాయక్, నరసింహ పాల్గొన్నారు.

అభివృద్ధి ముసుగులో అవినీతి

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కేంద్రంలో, రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో అన్న బీజేపీ, బీఆర్ఎస్ అభివృద్ధి ముసుగులో అవినీతి చేశాయని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని అనాజిపురం, దోసపహాడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, అన్నారం, పొట్లపహాడ్, అనంతారం గ్రామాల్లో నల్లగొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. దేశ సంపదను మోదీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు దోచిపెట్టిందని ఆయన ఆరోపించారు. 10 ఏళ్ల పాలనలో మోడీ,కేసీఆర్ ప్రజలకు చేసిందేమీలేదన్నారు.అధికారం కోల్పోయిన కేసీఆర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తూముల భుజంగరావు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నాయకులు నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీలు మండలి జ్యోతిపిచ్చయ్య, గజ్జల సైదిరెడ్డి, నారాయణ కృష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, విద్యాసాగర్, ఏపూరి నగేష్, ఒగ్గు దేవయ్య, జుకూరి గాంధీ, మామిడి చంద్రం పాల్గొన్నారు.

సీపీఐ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తుకే ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల పార్టీ కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, టౌన్ సెక్రెటరీ గుట్టిపాముల శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు తేద్దు ఆంజనేయులు,ఏఐటీయుసీ నాయకులు స్వామి, మహిళా సమాఖ్య నాయకురాలు మాటురి జానమ్మ, సరళ, కిష్టయ్య బొడ్డు ఆంజనేయులు, పూలమ్మ తుమ్మ నాగమణి, జహంగీర్ బి మల్లయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చామల గెలుపుకోసం ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సంతోష్ నగర్ లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ , 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గోగికార్ పరమేష్, బండపల్లి శ్రీనివాస్, బండగొర్ల సుజాత, ఎల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బద్దుల మల్లేశం,ఏషబోయిన కొమరయ్య,రాజు, మతిన్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగి మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం పరిధిలోని జమ్మాపూర్ గ్రామపంచాయతీలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మాదాను కాస్పరాజు శనివారం ఉదయం 9 గంటలకు గ్రామంలో నీటి సరఫరా చేస్తుండగా స్పృహ తప్పి పడిపోయాడు దీనితో వెంటనే స్థానికులు గమనించి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

హోం ఓటింగ్‌ను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-మునుగోడు



పార్లమెంట్ ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. మునుగోడు మండలంలో పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు , వికలాంగులకు హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించగా 27 మంది హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోవడంతో శనివారం మండలంలో దరఖాస్తు చేసుకున్న ఓటర్ల వద్దకు వెళ్లి ఓటింగ్ సద్వినియోగం చేసుకునే విధానము ను ఆర్డీవో సుబ్రహ్మణ్యం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వేసవికాలంలో దృష్టిలో ఉంచుకొని అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు , రెవిన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



చెరువుగట్టు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు .పార్టీలో చేరినవారు పాల సంఘం చైర్మన్ రేగట్టే వెంకట్ రెడ్డి,రిటేర్డ్ యంఈఓ దొడ్డి యాదయ్య,మాజీ వార్డ్ నెంబర్ కోక సంజీవ,మాజీ ధర్మకర్త కొండేటి వేణు,కురుమ సంఘం శేలోజి దేవర లచ్చయ్య తో పాటు 25 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్,పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,మండల నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి,రేగట్టే నర్సింహ రెడ్డి,మల్గ శంకర్,కాంగ్రెస్ ల్గొన్నారు.

ఆచార్య వినోబా భావేను సందర్శించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్యా రాజు ఆధ్వర్యంలో 20 మందితో ప్రతినిధుల బృందం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సారధ్యంలోశనివారం భూదాన్ పోచంపల్లి లోని భూదాన్ గంగోత్రి వినోబా మందిరం సందర్శించి ఆచార్య వినోబాభావే యొక్క చారిత్రాత్మకమైనటువంటి చరిత్ర విషయాలను తెలుసుకున్నారు. ఆనాటి ముఖ్య ఘట్టాలకు సంబంధించిన ఫోటోలను తిలకించారు .అదే విధంగా భూదాన్ ఉద్యమం పోచంపల్లి నుండి యే ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు వాటి యొక్క వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. బోధన్ గంగోత్రిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు.చేనేత కార్మికుల ఇండ్లను సందర్శించి చేనేత బట్టల యొక్క ప్రాముఖ్యతను వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరూ చేనేత బట్టలను వాడి మన యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని ,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, చేనేత కార్మికుల స్వాలంబన దిశగా ప్రయనిస్తూ స్వాభిమానం తో జీవించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేనేత ధరించాలని కోరారు .అంతకుముందు టూరిజం హౌస్ ను తిలకించారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు, వినోబా మందిరం బాధ్యులు కొ య్యడ నరసింహ గౌడ్ ఎలీషా మురళి ,ట్రస్మ నల్గొండ పట్టణ అధ్యక్షులు ఎండి అజీజ్ షరీఫ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు డాక్టర్ ఉజ్జి ని మంజుల బొబ్బిలి సంధ్య. పోలోజు శ్రీలత, శోభారాణి, భవాని, నీరజ, మమత ,,పుష్ప ,కీర్తన ,ఝాన్సీ రాణి, జయ,నీరజ, రూప తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంటును అభివృద్ధి చేస్తాఆశీర్వదించండి

- భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను



భువనగిరి పార్లమెంటును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, ఆశీర్వదించాలని బోనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.హయత్ నగర్‌లోని ఎస్ వి కన్వెన్షన్‌లో జరిగిన ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనానికి, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్‌పార్టీ ఆర్య వైశ్యుల్ని గుర్తించి ఒక కార్పొరేషన్ కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని చెప్పారు. పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆర్యవైశ్యుల్ని గుర్తించలేదని అన్నారు. ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అన్ని సంఘాలకు కులమతాలకు అతీతంగా రాష్ట్రంలో అందరిని కలుపుకుపోయే విధంగా పరిపాలన సాగుతుందని అన్నారు. 2014 విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధులను టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, సామ్రా జ్య లక్ష్మి, రాము గౌడ్, వెంకటేష్, అశోక్, ప్రకాష్ భాస్కర్, పోరళ్ల సతీష్ కుమార్, దూసరి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలి

- మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి జి.రవీందర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



రానున్న పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మేజారీటి తో గెలిపించాలని మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంచార్జ్ జి.రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను నెమరు వేసుకుంటూ బీఆర్ఎస్ గతంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పి అందని ద్రాక్షాను ప్రజలకు చూపిస్తూ కాలం వెల్లబోసు కుంటున్నారని తెలిపారు. యావత్తు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ విధివిధానాలపై బగ్గుమంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలోని మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఇస్తానన్న రూ.2500 డిసెంబర్ 9 నుండి అమలు చేయాలని, అలాగే స్వయంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు నాలుగు వేల రూపాయల పించన్ పెన్షన్ ను ఏరియర్స్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు..తెలంగాణ అభివృద్ధికి ప్రజలంతా ఏకమై తమ వంతు బాధ్యతగా బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులకు ఓటు వేయాలని,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, అటెండర్లకు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు రేపాల సతీష్ సహకారంతో సుమారుగా 150 మందికి అన్నదానం నిర్వహించారు. సోమవారం నుండి రోగుల అటెండర్ లకు అల్పాహారం ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్టు క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, బొల్లం కృష్ణమూర్తి, ఎస్. రామ్మోహన్ రావు, కంపాటి శ్యాం ప్రసాద్, హాస్పటల్ సిబ్బంది, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల కిచ్చిన 420 హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని సునీత జగదీశ్‌రెడ్డి విమర్శించారు.నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతొ కలసి శనివారం పట్టణంలో గడప గడపకు తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన నాలుగు నెలల్లో ఒక్కటి మినహా మిగతా వాటిని గాలికొదిలేసి ప్రజలను గందరగోళంలోకి నెట్టిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ పారదర్శకంగా జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుంకరి రమేశ్ సలీమ్, సల్మా,బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్,కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.


అందె నర్సయ్య, సుందరి బసవయ్య 45వ వర్ధంతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో అందెనర్సయ్య, సుందరి బసవయ్య 45వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం పోరాడిన యోధులు నర్సయ్య,బసవయ్య అన్నారు.ఆ వీరుల త్యాగం వృథా కాదన్నారు.వారిని స్మరించుకుంటూ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పేదలే తమ జీవితమని, నిరంతరం పేదల హక్కుల కోసం, వ్యవసాయ కూలీలు కొరకు దున్నే వాడికి భూమి కావాలని, తుపాకీ పట్టి పోరాటం చేసిన యోధులన్నారు. భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డితో బాటు అనేక దళాల్లో తిరిగి అనేక పోరాటాలు చేసి ఉద్యమాలు నిలబెట్టిన చరిత్ర కలిగిన వీరులన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నందిపాటి మట్టయ్య, చామకూరి వెంకటప్పయ్య, ఎస్‌కె మన్సూర్, మండవసైదులు, తిరుపయ్య, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బిల్లాసత్యనారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీకి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలోని ఆర్ఎంపీ ఎస్‌కె.సైదా ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఆయన తలకు గాయాలవ్వడంతో వైద్యఖర్చుల నిమిత్తం మండల ంలోని గ్రామీణ వైద్యుల ఆర్ఎ ంపీల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో శనివారం బాధితునికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు వెలది వెంకటప్పాచారి, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి మురళి, కోశాధికారి యార్లగడ్డ భిక్షం, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సీనియర్ ఆర్ఎంపీ లేళ్ళ లింగయ్య, సహాయ కార్యదర్శులు నాయనిఅంజయ్య, సైదిరెడ్డి, గౌరవాధ్యక్షులు ఖాజామోయినుద్దీన్, జిల్లా నాయకులు సరికొండ నాగరాజు, అశోక్, మహేష్, బుర్రి శ్రీను, బంగారప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

ఆదివారం | మే 05. 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ శాఖ పరిధిలో మునుగోడు శాసనసభ్యులు భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు చేరారు. వారికి రాజగోపాల్ రెడ్డి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ తాజా మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగుళ్ల చంద్రయ్య మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శి తీగుళ్ల రాఘవేందర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన దీప అంజిరెడ్డి గౌలికర్ ప్రభాకర్ పాప గళ్ళ మహేష్ షేక్ అమీర్ చిన్నబోయిన బిక్షం తిగుళ్ల రాజు తిగుళ్ల ప్రవీణ్ లక్ష్మీనారాయణ భీమనబోయిన శ్రీశైలం తిగుళ్ల శ్రవణ్ తీగుళ్ల లింగస్వామి బాబు నరసింహ తోట మల్లయ్య బుడ్డ సత్యనారాయణ బుడ్డ చలమంద షరీఫ్ ఉన్నారు.

నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా

నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికల అనంతరం నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ఎమ్మెల్యే నివాసం దగ్గర నాయీబ్రాహ్మణ సంఘం వ్యాపారాల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ను కోరారు. వారి సమస్యలు తెలుసుకొని, సానుకూలంగా స్పందించి ఎన్నికల కోడ్ అనంతరం వెంటనే సమస్యలను పరిష్కారించే బాధ్యత తీసుకుంటా నన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

మతోన్మాద బీజేపీని ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతం, కులం పేరుతో మనుషుల మధ్య ఐక్యత చీల్చి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేయాలని బడా కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచీ పరిచి కార్మికుల పొట్ట కొట్టాలని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. దేవాలయాల పేరుతో ఓట్లను దండుకోవాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. మతోన్మాద బీజేపీని ఎన్నికల్లో ఓడించి నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే, ప్రజా సమస్యలే తమ సమస్యలుగా భావించి ప్రజల్లో ఉంటున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వానికి ఈ ఎన్నికలు చెంపపెట్టులా మిగలాలని తెలిపారు.



అడ్డగూడూరు

బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, పేద, మధ్యతరగతి ప్రజల మీద దాడులు పెరిగాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గడ్డం వెంకటేశం, చింతల యాదయ్య, బొడిగె లింగస్వామి, కీసరి నర్సిరెడ్డి, తడక మోహన్, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, ఆదిమూలం నందీశ్వర్, పల్లె మధుకృష్ణ, అంతటి అశోక్ పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే జహంగీర్‌ని పార్లమెంటుకు పంపించాలి

ఆలేరుటౌన్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల



ఆలేరుటౌన్‌లో..

కొరకు పని చేసే సిపిఐ ఎం భువనగిరి అభ్యర్థి ఎండి.జహంగీర్‌ని పార్లమెంటుకు పంపేందుకు ప్రజలంతా కలిసికట్టుగా ఓటు వేద్దామని సిపిఐఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, సీఐటీయూ నాయకులు మోరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలోని శనివారం ప్రజానాట్యమండలి బృందంతో కలిసి శివాలయం వీధిలో సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ కార్మికులు కర్షకులు పేదల శ్రేయస్సు కోసం పాటుపడి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తి జహంగీర్ అన్నారు. పోరాటం చేసే నాయకుడిని పార్లమెంటుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దశాబ్దాలుగా మారిన రాజకీయ విధానంలో



చౌటుప్పల్‌లో..

పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి ఎన్నికలను డబ్బుమయం చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో మతోన్మాదంతో జత కూడిన కార్పొరేట్ శక్తులను పార్టీలు మారే అవకాశవాదుల శక్తులను ఓడించి బుద్ధి చెప్పవలసిన బాధ్యత ప్రతి ఓటర్ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మొరిగాడి చంద్రశేఖర్, వడ్డేమాను బాలరాజు, వడ్డేమాన్ విప్లవ్, బొడ హనుమంతు, విజయ, ప్రజానాట్యమండలి బృందం సభ్యులు పాల్గొన్నారు.

పేదల సమస్యలు తీరాలంటే జహంగీర్ ను గెలిపించాలి

అడ్డగూడూరు : పేదల సమస్యలు తీరాలంటే, పేదల కష్టాలు తెలిసిన నాయకుడు, ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిస్వార్థంగా, నిరంతరం పనిచేస్తున్న, ఎండీ.జాహంగీర్ ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై, ప్రజలందరు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముప్పైఐదు సంవత్సరాలుగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సాగునీరు, తాగునీరు, మూసి ప్రక్షాలన కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్ర చేసి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం పై పూర్తి అవగాహన కలిగిన ప్రజల నాయకుడన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతం పేరుతో, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటి కైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను, అంతం చేయాలన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిరంతరం పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వళ్లంభట్ల శ్రీనివాసరావు, సురేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీకి ఓటమి రూపంలో ప్రజలు బుద్ధి చెప్పాలి

- సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-అర్వపల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లేసి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించి ఓటమి రూపంలో బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం పోరాటాలకు నిలయమన్నారు. పేదల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పోరాటం చేస్తున్న ఆ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. అలనాడు భూమికోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం పోరాటాల నిలయం అర్వపల్లి అని గుర్తుచేశారు. ప్రజలు జహంగీర్‌కు ఓటేసి పోరాటాల నేలపైన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. అవకాశవాద మతోన్మాద పార్టీలను ఓడించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయకుండా పేద ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, యాకలక్ష్మీ కూపోజు సరోజ, నర్సింహారావు, నిమ్మలగోటి అబ్బులు, వజ్జె సైదులు, దేవరకొండ యాదగిరి, శిగ శ్రీను పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించడమే మా లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరి



మతతత్వ బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు ,ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం స్థానిక సాయి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మతతత్వ బిజెపిని ఓడించడానికి సీపీఐ తో కలిసి ముందుకు పోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థిగా నన్ను పార్లమెంటు కి పంపించాలని కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సమస్యల గురించి పార్లమెంట్లో భువనగిరి గళం వినిపిస్తనన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు భువనగిరి పార్లమెంటు పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తారని రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని తెలిపారు. సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి , జిల్లాల కార్యదర్శులు గోదా శ్రీరాములు, నెల్లికంటి సత్యం, రాజారెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రవణ్ కుమార్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు ఏశాల అశోక్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం పట్టణంలోని ఎఫ్‌సీఐ గోదాం వద్ద హమాలి కార్మికులకు కరపత్రాలు అందించి ప్రచారం చేశారు. కార్మికచట్టాలను తూట్లు పొడిచేందుకు మోడీ కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసేందుకు గత ప్రభుత్వంలో ప్రయత్నం చేశారని విమర్శించారు కార్మికుల హక్కులు, చట్టాలు సంక్షేమం కొనసాగాలంటే బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. మతం పేరిట రాజకీయం చేస్తూ లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. మోడీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడిందని పేదలకు చెందాల్సిన సంపద దోచుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే కేంద్రంలో బీజేపీకి మద్దతు తెలుపుతారని అలాంటి పార్టీలను ఓడించాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీలు మద్దతు తెలిపే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు రామారావు, వేర్‌హౌసింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాణాల అంజన్ రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భువనగిరి గడ్డపై ఎర్ర జెండా ఎగరడం ఖాయం

- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-తిరుమలగిరి



భువనగిరి గడ్డలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో నిర్వహించిన సీపీ(ఐ)ఎం పార్టీ గ్రామ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎండి జహంగీర్ 35 ఏండ్లుగా సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగునీరు, సాగునీరు, మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి పార్లమెంటు సరిహద్దులు కూడా తెలవమన్నారు. డబ్బులు సంచులతో ఓట్లను గుండు గుత్తగా కొనుక్కునేందుకు అలాంటి సేవ చేయకుండా నేడు ప్రజల మధ్యకు వస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సీపీ(ఐ)ఎం మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, శాఖ కార్యదర్శి పోతురాజు వెంకటయ్య, పార్టీ సభ్యులు యాదగిరి, లింగయ్య, రాములు, పద్మ వెంకటమ్మ, మల్లమ్మ, రాములమ్మ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

- పోలింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి

పోలింగ్ ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లకు సూచించారు. శనివారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన సెక్టార్ ఆఫీసర్ల అవగాహనా కార్యక్రమంలో ఆయన సెక్టార్ ఆఫీసర్ల విధులు, బాధ్యతలపై విపులంగా వివరిస్తూ... పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్స్, టాయ్లెట్స్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, వీల్ చైర్స్, సరైన విద్యుత్ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న, చిన్న లోటుపాట్లను పరిధిలోనికి తీసుకోవాలన్నారు. వెబ్కాస్టింగ్ లేఅవుట్ ప్రకారం సెట్ చేయాలని, ఓటు గోప్యతను కాపాడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో గుంపులుగా ఉండకుండా చూడాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగాలని సూచించారు. ఇవిఎం యంత్రాలను అమర్చే కమీషనింగ్ పై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉదయమే చేరుకొని మీ రూట్లకు సంబంధించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లతో కలిసి మెటీరియల్ పొందాలన్నారు. మధ్యాహ్నం లోగా మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో చేరుకునేలా మీ కార్యాచరణ ఉండాలన్నారు. తద్వారా పోలింగ్‌కేంద్రాలలో పోలింగ్‌సెటప్ పకడ్బందీగా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మీ సెక్టారుకు సంబంధించిన ఇవిఎం యంత్రాల ఇంజనీర్లు, తహ శీలుదారు, పోలీసు ఎస్.హెచ్.ఓ. ల ఫోన్ నెంబర్లు దగ్గర ఉంచు కోవాలని సూచించారు. ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా, ఇవిఎం యంత్రాలను అమ ర్చడంపై అవగాహన కలిగి ంచారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ. శోభారాణి పాల్గొన్నారు.



భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని దీప్తి హోటల్ లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో మైనారిటీ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు. దేశంలో లౌకిక విధానానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఆదరించాలన్నారు. కలిసిమెలిసి ఉన్న ప్రజలను విడదీయడానికి బిజెపి కుట్రలు పన్నుతుందని విమర్శించారు. సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ హాజర య్యారు. ఈ సందర్భంగా మైనారిటీ సెల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ఫక్రుద్దీన్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , భువనగిరి పార్లమెంటు కో ఆర్డినేటర్ బాల లక్ష్మీసీనియర్ నాయ కులు మహమ్మద్ కలియుకుర్ రహ్మాన్ , మహమ్మద్ ఖలీల్ సైపుల్లా పాల్గొన్నారు.



కబ్జాకోరల్లో చెరువు శిఖం

- రూ.10కోట్ల భూమి మాయం
- జోరందుకున్న ఆక్రమణలు
- అధికారికి ఆరుగుంటల తాయిలం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



దినదినాభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో భూముల ఆక్రమణలుజోరందుకున్నాయి. ప్రభుత్వ, అసైన్డ్, చెరువు శిఖంభూములను అడ్డూఅదుపూ లేకుండా కబ్జా చేస్తున్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు ఆక్రమణకు గురవుతున్నా ఆయా శాఖల అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలకు తావిస్తున్నాయి. ఓ శాఖకు చెందిన అధికారికి చెరువుశిఖం భూమి ఆక్రమణలో ఏకంగా ఆరుగుంటలు తాయిలంగా తీసుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ..మిర్యాలగూడ నుంచి నల్లగొండకు వెళ్తే ప్రధాన రహదారి వెంట ఉన్న పందిళ్లపల్లి చెరువు శిఖం యాద్గార్‌పల్లి శివారులో సర్వే నెం.32, మిర్యాలగూడ శివారులోని సర్వేనెం.118లకు కలుపుకోని సుమారు 480 ఎకరాల్లో చెరువు విస్తీర్ణం కలిగి ఉంది. ఇందులో ఇప్పటికీ సగానికి పైగా కబ్జాకు గురైంది. గత కాంగ్రెస్ హయంలో రామ చంద్రగూడెం నుంచి యాద్గార్‌పల్లి బోటింగ్‌పార్క్ వరకు నెక్లెస్ రోడ్డు ఏర్పాటుకు రూ.కోట్ల నిధులు మంజూరయ్యాయి. రోడ్డు వేసేందుకు చెరువుశిఖం భూమి నుంచి రహదారి తీయడంతోపాటు మట్టిని పోసి రోడ్డు నిర్మాణం పోశారు. తీరా సీసీరోడ్డు వేసే క్రమంలో ప్రభుత్వంమారడంతో పనులు నిలిచి పోయాయి. ప్రస్తుతం దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువుశిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నాయి.

దర్జాగా ఆక్రమణలు...

నెక్లెస్ రోడ్డు వెంట చెరువుశిఖం భూములు ఉన్నాయి. ప్రధానంగా ఉమామహేశ్వరస్వామి దేవాలయం వెనుక సుమారు ఎకరంన్నర చెరువుశిఖం భూమి ఉండగా ప్రస్తుతం తీవ్రమైన ఎండలతో భూగర్భజలు అడుగంటడంతో చెరువు పూర్తిగా ఎండిపోయింది. ఆ ప్రాంతంలో నీళ్లు లేకపోవడంతో దాన్ని ఆనుకోని ఉన్న నివాసగృహాల వారు వాటిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సుమారు రూ.10కోట్ల విలువ చేసే ఆ భూమిని కబ్జా చేసేందుకు చుట్టు కంచె వేస్తున్నారు. ఆ చెరువులో ఉన్న మట్టిని తవ్వి చెరువు శిఖం భూమిలో వేసుకోని చదును చేసి తమదే అనిపించుకునే విధంగా హద్దులు నిర్ణయించి ఉంచుతున్నారు ఈ తతంగమంతా వారం రోజులుగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అనుమానాలు కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖాధికారికి ఆ చెరువు శిఖం భూమిలో ఆరు గుంటలను తాయిలంగా ఇచ్చినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు.

సర్వేకు ఆదేశించాం

ఇరిగేషన్ డీఈ- జనార్దన్

చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైన విషయం తమ దృష్టికి వచ్చింది. చాలా వరకు చెరువుశిఖం భూమి కబ్జా అవుతుందని తెలిసిందని, అట్టి భూమిని కాపాడేందుకు సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించాం. సర్వే పూర్తయ్యాక హద్దులు నిర్ణయించి చెరువు చుట్టూ కంచె వేసి భూమి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం.

పోలీసులకు ఫిర్యాదు చేస్తాం

విజయలక్ష్మీ-ఇరిగేషన్ ఏఈ

చెరువుశిఖం భూమి ఆక్రమణ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారి అనుమతి మేరకు భూములను కాపాడేందుకు పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం. ఓ అధికారికి ఆరు గుంటలు తాయిలం కింద ఇచ్చారన్న విషయం మాకు తెలియదు.

కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రగిలిన ఆధిపత్య పోరు

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించే భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రచారానికి సంబంధించిన దిశా నిర్దేశం కోసం శనివారం మండల కేంద్రంలోని ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద గల పీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మందులసామేలు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని నేడు నిర్వహించే భారీ బైక్‌ర్యాలీని, రోడ్ షోను విజయవంతం చేయాలని కోరారు. కాగా సమావేశ వేదికపైకి కాంగ్రెస్ కోసం పదేండ్ల నుండి అహర్నిశలు శ్రమించిన వారిని వదిలేసి, నిన్న మొన్న పార్టీలో చేరిన వారిని ఆహ్వానించడంతో కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వర్గ పోరు చోటు చేసుకుందని. దానికి కారణం ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులను పార్టీలో చేర్చుకోవడమేనని, ఈ పోరు ఇలానే కొనసాగితే ఈ పార్టీ నుంచి ముఖ్య కార్యకర్తలు, నాయకులు వేరే పార్టీకి దారి చూసుకోక తప్పదనే ఆలోచనలు లేకపోలేదని విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా శాసనసభ్యులు మందుల సామేలు ఎవరికి ఎలాంటి అన్యాయం జరగదని, పార్టీలో ఉండి శ్రమించిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యకర్తలంతా ఒకే మార్గంలో పయనించి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. దీంతో ఘర్షణ సద్దుమణిగింది. అనంతరం మిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, దరిపల్లి వీరన్న ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్య, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, స్థానిక మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, మద్దిరాల మండల అధ్యక్షులు అవిలమల్లు, ఎన్నికల కోఆర్డినేటర్ అభిషేక్‌రెడ్డి, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగమ్ జయసుధ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం తిరుమలగిరి మండలం తాటిపాముల ఆ గ్రామానికి చెందిన సుమారు 150 కుటుంబాలు కాంగ్రెస్ చేరాయి.గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. తాటిపాముల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు కార్యకర్తలు వెన్నుముక లాంటివారన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, చేరికల కమిటీ చైర్మెన్ ఎర్ర యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, పులిమామిడియాదగిరి, మాజీ ఎంపీటీసీ పాలబిందెల లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బాకీ సర్జన్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఫత్తేపురం సుధాకర్, బోల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరీయల్ పంపిణీ

నవతెలంగాణ-కోదాడ రూరల్

పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వేదికగా ఆస్క్ నిర్వహిస్తున్న టీఎస్ఆర్జెసీ పాలీసెట్ ఉచిత కోచింగ్ సెంటర్‌కు గ్రి సీతారాములు జ్ఞాపకార్థం, కుమారుడు కుర్రి నాగరాజు ఉచిత మెటీరియల్‌ను పంపిణీ చేసినట్లు ఆస్క్ అధ్యక్షులు బలుగూరి స్నేహ దుర్గయ్య శనివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్‌రావు, కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, ఫ్యాకల్టీ చెరుకుపల్లి కిరణ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని వెంకటరాంపురం గ్రామశివారులో శనివారం దాచేపల్లి జానయ్య యొక్క వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు.ఎస్ఐ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహిళకు సుమారు 45 నుంచి 50 ఉండొచు.ఆమె కొన్ని రోజుల నుండి మతిస్థిమితం కోల్పోయి అక్కడ తిరుగుతున్నదని స్థానికులు పోలీసులకు తెలిపారు.ఎండతీవ్రత తట్టుకోలేక చనిపోయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మార్పు కోసం వసున్నా... ఆశీర్వదించండి

నవతెలంగాణ-తిరుమలగిరి

మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి అని ప్రజావాణి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు భువనగిరి లోక్‌సభ ఎంపీ అభ్యర్థి లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేస్తున్న ప్రచార యాత్రలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రానికి చేరుకుని చౌరస్తాలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత వాసిని, ఎక్కువ విద్యార్థులు కలిగి ఉండి అన్ని విధాలుగా రాజకీయ అనుభవం ఉండి ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు.రాజకీయాల్లోని అవినీతిని పీకి పారేయడానికి నిత్యం చట్టబద్ధ పోరాటం చేస్తు చట్టసభల్లోకి వెళ్లడానికి 12వసారి నీతివంతంగా పోరాటం చేస్తున్న తనను వచ్చే ఎన్నికల్లో బ్యాలెట్‌పేపర్ లో 20వ నెంబర్ అగ్గిపెట్టె గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మాదుగులపల్లి

మండలంలోని సీత్యాతండా,తోపుచర్ల గ్రామాలలో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎన్ని అబద్ధాల హామీలైన ప్రకటించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు.ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ వాళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని,ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాంకుడోత్ సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ రాయారపు వెంకన్న,మాడుగుల ఇస్తారి,సైదా తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు'

నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ నియోజకవర్గఇన్‌చార్జి కంబాలపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాబోయే పార్లమెంట్ ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు ఉంటుందన్నారు.ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్నారు.దీంతో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జానయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మయ్య, ఎర్ర యాదగిరి, నర్సింహ, ఎర్ర వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆరెకండి యేసయ్య, మాతంగి హరికృష్ణ, ఆడెపుసతీష్ మాదిగ, ఎర్ర ఆంజనేయులు, మద్దిమడుగు సాయి, దున్న ముత్యాలు, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి శనివారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

బీఆర్ఎస్,బీజేపీలను ఓడించాలి

నవతెలంగాణ-చివ్వెంల

భారత రాజ్యాంగంపై విద్వేషాన్ని కక్కుతున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు సుమన్ నాయక్ కోరారు.తెలంగాణ జన సమితి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిన నేపథ్యంలో పార్టీ పిలుపు మేరకు వాల్యాతండాలో జన సమితి కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌసింగ్, అభిరామ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూన్2,3 తేదీలలో జరిగే ప్రగతిశీల మహిళ సంఘం(పిఓడబ్ల్యు) రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణిలు పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఈనాడు సమాజంలో మహిళలు అనేక రకాల వివక్షలకు గురవుతున్నారని, అణచివేత, దోపిడీలకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగిస్తే, తుపాకీ మడమలతో గుద్దుతూ, బాయినట్లతో పొడుస్తూ చిత్రహింసలకు గురిచేసి చివరకుతూటాలతో కాల్చితే, ఈనాటివరకు మౌనంవీడని ప్రధాని మహిళల పక్షపాతిఅని బీజేపీ బండి సంజయ్ లాంటి నాయకులు చెప్పడం అంటే మహిళలను అవమానప రచడమేనన్నారు. మను ధర్మశాస్త్రాన్ని నరనరాన జీర్ణించుకున్న మన పాలకులు మహిళలను అడుగడుగునా అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సమస్యలపై మహిళలను చైతన్యవంతం చేయడం కోసం జూన్ 2,3వ తేదీలలో సూర్యాపేటజిల్లాకేంద్రంలో ఆర్ఆర్ఆర్ ఫంక్షన్‌హాలులో తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, ఐతరాజు పద్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి శనివారం అన్నారు. మండల పరిధిలోని గణపవరం, రామలక్ష్మి పురం, తొగర్రాయి, యర్రవరం, బీక్యాతండా, కూచిపూడితండా లలో రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని కలుపుకొనిపోతే మెజార్టీ పెరుగుతుందన్నారు. తొగర్రాయి గ్రామంలో నాయకులు అమర్, నాయిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన 21 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి.రామలక్ష్మి పురం గ్రామంలో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ కొప్పుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి.వారికి మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెలరాణి, జెడ్పీటీసీ కృష్ణకుమారి,వైస్‌ఎంపీపీ లిక్కి గరవమ్మ వెంకటయ్య,తాజా మాజీ సర్పంచ్ లు వీరేపల్లి సుబ్బారావు, బానోతు అంబేద్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు, నాయకులు సుమన్‌రెడ్డి, మదన్,ఎస్సీ సెల్‌మండల అధ్యక్షులు పులి సులోచనరావు, వైస్‌చైర్మెన్ కొప్పుల సుభాష్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్‌రావు, చిన కోటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు జడా వెంకటేశ్వర్లు,ఎస్‌కె.లతీఫ్, మధు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలి

నవతెలంగాణ-నాగారం



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడెం కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని శాంతినగర్, పస్తాల గ్రామాలలో సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే జహంగీర్ గెలుపు ద్వారానే సాధ్యమవుతుందన్నారు.బీజేపీ పదేండ్లకాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జీఎస్టీ పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబ డుదారులకు కట్టబె డుతూ బడాపెట్టు బడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల నాయకులు గుడుపూడి వెంకటేశ్వర్లు, ఉపాధికూలీలు రాములు, మల్లయ్య, వెంకన్న, రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

బుచ్చయ్య మృతి పట్ల సానుభూతి తెలిపిన మాజీ మంత్రి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉపాధి హామీ కూలీ మామిడి బుచ్చయ్య ఉపాధి హామీ పనిలో భాగంగా వారం రోజుల కింద వడదెబ్బతో అస్వస్థతకు గురై ఆస్పత్రికి వెళ్లగా శుక్రవారం మరణించాడు. కాగా బుచ్చయ్య కుటుంబం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సానుభూతి వ్యక్తం చేసి, వారి కుమారుడు మామిడి గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, జానకిరాంరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, పొదిలనాగార్జున, మామిడి వెంకటయ్య, మామిడి అంజయ్య, పొంతటి మల్లారెడ్డి, మామిడి పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



సీపీ(ఐ)ఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక 9వవార్డులో జరిగిన శాఖా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. గతంలోజరిగిన అనేక ఎన్నికల్లోకాంగ్రెస్, సీపీ(ఐ)ఎం పార్టీ పొత్తులో భాగంగా అనేక విజయాలు ఈ ప్రాంతంలో సాధించామని గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో సూర్యాపేట పట్టణంలో అధిక మెజార్టీని తీసుకురావడం ఖాయమన్నారు.పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యురాలు శశిరేఖ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాఖ కార్యదర్శి గండమల్ల భాగ్యమ్మ, దొంతుల చంద్రయ్య,ఎల్లమ్మ, పిట్టల రాణి, కవిత, మల్లమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో శనివారం 182 పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లను కలిసి చెయ్యి గుర్తుకు ఓటేసి పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో తాళ్లపల్లి మహేష్, గడ్డం విజయలక్ష్మి, కాసుల భాస్కర్, చాగంటి లావణ్య,బొడ్డు భరత్, వికాస్,కంసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.